క్లుప్తంగా

సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలి



సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న ఎంపీడీవో రామకృష్ణ

కొండపి: సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని ఎంపీడీవో రామకృష్ణ అన్నారు. పంచాయతీలోని కట్టవారిపాలెంలో ఉన్న సచివాలయం-2 ను గురువారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన సచివాలయంలోని పలు రికార్డులను తనిఖీ చేసి సిబ్బందికి సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం కొండపి పంచాయతీలు జరుగుతున్న స్వామిత్వ సర్వేను పరిశీలించి సర్వే త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో సిబ్బంది, స్వామిత్వ సర్వే సిబ్బంది, ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పామూరు: సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని ఎంపీడీఓ ఎల్.బ్రహ్మయ్య అన్నారు. మండలంలోని ఇనిమెర్ల, మోపాడు గ్రామ సచివాలయాలను ఎంపీడీఓ ఆకస్మిక తనిఖీచేశారు. ఈసందర్భంగా రికార్డులను పరిశీలించి, పనుల నిమిత్తం వచ్చి పెండింగ్ ఉన్న దరఖాస్తులపై సిబ్బందితో చర్చించారు. అనంతరం స్వామిత్వ సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించి సూచనలు చేశారు.

ఉపాధ్యాయులకు బోధనా నైపుణ్యాలు తప్పనిసరి



సీఎస్‌పురం(పామూరు): ఉపాధ్యాయులు నూతన విద్యా విధానానికి లోబడి బోధనా నైపున్యాలను మెరుగుపరచుకోవాలని డైట్ పరిశీలకులు టీవీ రామచంద్రరావు అన్నారు. గురువారం డైట్ పరిశీలకులు, ఎంఈఓ బందం మండల కేంద్రమైన సీఎస్‌పురం జడ్పీహెచ్ఎస్, ఎస్టీ కాలనీ, మెయిన్ ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేశారు. విద్యార్థుల అభ్యసన స్థాయిలను ఎఫ్ఏ-1 పరీక్షల ఫలితాలను పరిశీలించారు. రాష్ట్ర అధికారుల ఆదేశాల మేరకు ప్రతి నెలలో 3 రోజులపాటు మండలంలోని పాఠశాలలను పరిశీలించనున్నట్లు నివేదికలను రాష్ట్ర కమిషనర్‌కు పంపిస్తామని డైట్ పరిశీలకులు రామచంద్రరావు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ రాజాల కొండారెడ్డి, హెచ్‌యం షేక్.ఖాదరున్నీసాబేగం, తోట శ్రీనివాసులు, గోదాసు చెన్నకేశవులు ఉన్నారు.

పోలీసు స్టేషన్‌ను పరిశీలించిన డీఎస్పీ

పొన్నలూరు/సీఎస్‌పురం పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రజలతో స్నేహ పూర్వకంగా మెలగాలని కనిగిరి డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ అన్నారు. పొన్నలూరు, సీఎస్‌పురం పోలీస్‌స్టేషన్‌లను గురువారం ఆయన సందర్శించి పరిసరాలను, కేసులకు సంబధించిన పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలు కేసులకు సంబంధించిన వివరాలను స్థానిక ఎస్సై అనూక్ డీఎస్పీకి వివరించారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ వార్షిక తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ సందర్శించామన్నారు. మండలంలో శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయన్నారు. గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండి ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చి సహకరించాలన్నారు. ఆయన వెంట కొండపి సీఐ సోమశేఖర్, సీఐ భీమానాయక్, ఎస్సై వెంకటేశ్వరనాయక్ ఉన్నారు.

ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై దాడి

కొండపి: ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై యువకులు దాడి చేసిన ఘటన మండలంలోని వెన్నూరు గ్రామంలో చోటుచేసుకుంది. బాధితులు బొమ్మిరెడ్డి జగన్మోహన్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. ఒంగోలు నుంచి ప్రయాణికులతో కొండపికి వస్తుండగా మార్గమధ్యంలో వెన్నూరులో ప్రయాణికులు దిగడానికి కట్టుబడిపాలెంకు వ్లే దారిలో బస్సును ఆపానని తెలిపారు. రోడ్డుకు అడ్డంగా ముగ్గురు యువకులు మద్యం మత్తులో బండి ఆపారు. బస్సు ముందుకి కదిలితే బండికి తగులుతుందని యువకులకు చెప్పడంతో ఆగ్రహించిన యువకులు నువ్వు మాకు చెప్పేది ఏందంటూ ఒంగోలుకు చెందిన కుంచాల శ్రీనివాసులు అనే వ్యక్తి, అతని స్నేహితులు నాపై దాడి చేశారన్నారు. దీంతో ప్రయాణికులు కూడా భయాందోళనకు చెందారన్నారు. గాయపడటంతో కొండపిలోని ప్రభుత్వ వైద్యశాలలో కండక్టర్ సాయం చికిత్స పొందుతున్నారు. ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు.

ఆర్సీడీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శివరామిరెడ్డి



కొండపి: రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ ప్రకాశం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మండలంలోని గుర్రప్పడి గ్రామానికి చెందిన మా రెడ్డి శివరామరెడ్డి ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శివరామిరెడ్డి మాట్లాడుతూ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎంపిక చేసినందుకు రాష్ట్ర అధ్యక్షుడికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పూర్తి నమ్మకంతో రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ నియమ నిబంధనలను అనుసరించి రెడ్ల సమస్యలు, ఐక్యతకు సమస్యల పరిష్కారం దిశగా పని చేస్తానని తెలిపారు.

అందుకో.. గణపయ్య పూజలు, ఉండ్రాళ్లు !



కొండపిలోని జండా చెట్టు వద్ద పూజలు అందుకుంటున్న వినాయకుడు



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న పీఏసీ సభ్యుడు సురేష్



ప్రత్యేక పూజల్లో దద్దాల నారాయణ, కస్తూరిరెడ్డి, గఫార్, పార్టీ నేతలు



పొన్నలూరు బ్రహ్మంగారి గుడిదగ్గర కొలువైన గణనాథుడు

- ఘనంగా వినాయక చవితి వేడుకలు
- మండపాల వద్ద సందడి చేసిన చిన్నారులు, యువత
- మట్టి వినాయకుల పంపిణీ

టంగుటూరు/పొన్నలూరు/మర్రిపూడి/సింగరాయ/కొండపి:

విఘ్నాలు తొలగించే బొజ్జగణపయ్య, పార్వతీ సుతుడు వినాయకుడి పండుగ వినాయక చవితిని బుధ, గురువారాల్లో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. కొండపి మండలంలోని కట్టువారిపాలెం గ్రామంలో కట్టమీద వెలిసిన వినాయకుడిని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జెండా చెట్టు సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన గణేశుని విగ్రహం వద్ద విగ్రహ దాత అంకబాబు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నేతివారిపాలెం గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకుడు దివి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడిని మండపం వరకు ఊరేగింపుగా తీసుకొని వెళ్లి ప్రతిష్ఠించారు.

సింగరాయకొండ: మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు గృహం వద్ద ఏర్పాటుచేసిన వినాయకుడి విగ్రహం వద్దకు పీఏసీ సభ్యుడు, మాజీమంత్రి కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ హాజరై ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ బత్తుల అశోక్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మసనం వెంకట్రావు పాల్గొన్నారు.

☛ పొన్నలూరు మండలంలో వినాయకుడికి, ముషిక వాహనుడికి సంప్రదాయబద్ధమైన ఉండ్రాళ్లు, కుడుములు, పాయసం, చక్కెరపొంగళి వంటి ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

☛ మర్రిపూడి మండలంలోని కూచిపూడి, మర్రిపూడి, వల్లాయపాలెం, గుండ్లసముద్రం, గార్లపేట, జువ్విగుంట, ధర్మవరం తదితర గ్రామాల్లో వినాయకుడి విగ్రహాలను ఏర్పాటు చేసుకున్నారు. మర్రిపూడి పడమటి బజారులో వైఎస్సార్ సీపీ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

☛ టంగుటూరు మండలం జయవరం గ్రామంలో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో బొడ్డు రాయి సెంటర్‌లో పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఐదడుగుల మట్టి వినాయకుడు, జమ్ములపాలెంలో ఆర్యవైశ్యులు ఆరడుగుల మట్టి వినాయకుడిని పెట్టి పూజలు నిర్వహించారు.

పూజల్లో పాల్గొన్న వైఎస్సార్ సీపీ నాయకులు..

పీసీపల్లి/పామూరు/హనుమంతునిపాడు/పామూరు(సీఎస్‌పురం)/కనిగిరిరూరల్: వినాయక చవితి వేడుకలను కనిగిరిలో ఘనంగా నిర్వహించారు. పార్టీ కనిగిరి ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీ, వాల్మీకి వీధి, క్లబ్ రోడ్డు, తాళ్లూరి కళ్యాణ మండపం వీధి, రామాలయం వీధి, పాత కూచిపల్లిలలో తదితర చోట్ల గణపతి విగ్రహాలకు విశిష్ట పూజలు చేశారు. అనంతరం విగ్రహ కమిటీల నాయకులు దద్దాలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఎంపీటీసీ మడతల హజరతమ్మ, ఆవుల భాస్కర్‌రెడ్డి, మండదాది కృష్ణారెడ్డి, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, ఆర్ మాణిక్యరావు, ఎస్ మోహన్‌రెడ్డి, వెంకట గోవర్ధన్‌రెడ్డి, మల్ల నాగమణి, టీ వెంకటకృష్ణారెడ్డి, ఆదినారాయణరెడ్డి పాల్గొన్నారు.

☛ పట్టణంలోని పలు చోట్ల పీడీసీసీబీ మాజీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి(బన్నీ), ఏఎంసీ మాజీ చైర్మన్ వైఎం సరితారెడ్డి దంపతులు వినాయకులకు ప్రత్యేక పూజలు చేశారు. అలాగే ఎంపీపీ దంతులూరి ప్రకాశం, మాజీ వైస్ ఎంపీపీ సానికొమ్ము రంగనాయకులరెడ్డిలు పలు చోట్ల జరిగిన గణేశుని పూజల్లో పాల్గొన్నారు.



గణనాథుడికి ప్రత్యేక పూజలు చేస్తున్న ప్రసాద్‌రెడ్డి దంపతులు

☛ పామూరు చవితి వేడుకల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సీఐ ఎం భీమానాయక్, ఎస్సై టి.కిషోర్‌బాబు ప్రత్యేక గస్తీ, టీంలు ఏర్పాటు చేసి ప్రశాంత వాతావరణలో వినాయక ఉత్సవాలు నిర్వహించుకునేలా చర్యలు చేపట్టారు.

☛ సీఎస్‌పురం మండలంలోని శీలంవారిపల్లె గ్రామంలో మాజీ ఎమ్మెల్యే, విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకుడు కదిరి బాబూరావు నివాసంలో చవితి పూజలు నిర్వహించారు. సీఎస్‌పురంలోని పామూరురోడ్డు, ఏనుగుమిట్టవీధి, మిట్టపాలెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



శీలంవారిపల్లెలో పూజల్లో మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు కుటుంబ సభ్యులు

☛ పీసీపల్లి మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో వినాయచవితిని ఘనంగా జరుపుకున్నారు. 60 వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసినట్లు ఎస్సై కోటయ్య తెలిపారు.

☛ హనుమంతునిపాడు మండలంలోని వాడవాడలా 43 గ్రామాలో వినాయకుని విగ్రహాలను ఏర్పాటు చేశారు. వినాయకుడి నిమజ్జనం సందర్భంగా ఎటువంటి గొడవలకు ఆస్కారం లేకుండా జరుపుకోవాలని ఎస్సై కే మాధవారావు సూచించారు.



పామూరు బీసీ హాస్టల్‌లో వినాయక పూజలు నిర్వహిస్తున్న విద్యార్థులు



మర్రిపూడిలో వినాయక విగ్రహం వద్ద పూజలు చేస్తున్న భక్తులు



పీసీపల్లి: వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు



విగ్రహ నిర్వాహకుడి వివరాలు సేకరిస్తున్న ఎస్సై



జయవరంలో ఐదడుగుల మట్టి వినాయకుడితో వైఎస్సార్ సీపీ నాయకులు

సురేష్ పర్యటనలో అడుగడుగునా ఆంక్షలు

కొండపి: పోలీసు లాఠీ దెబ్బలకు గాయపడిన బాధితులను పరామర్శించడానికి వెళ్తున్న మాజీ మంత్రి సురేష్‌ను మండల నాయకులను జాల్లపాలెం గ్రామం వెళ్లకుండా అడుగున ఆంక్షలు ఏర్పాటు చేశారు. కొండపిలో భారీ కేడ్లు పెట్టి వెళ్లే వాహనాలను తనిఖీ చేశారు. కొండపిలోని జెండా చెట్టు సెంటర్‌లో సురేష్ వాహనాన్ని అడ్డుకొని ఒక్క వాహనంలో మాత్రమే వెళ్లాలని, అక్కడ ఎటువంటి గొడవలకు ఆస్కారం లేకుండా ఉండాలని ఎస్సై ప్రేమ్‌కుమార్ సూచించారు. మాజీ మంత్రి సురేష్ మాట్లాడుతూ.. కేవలం బాధితులు మాత్రమే పరామర్శించడానికి వెళ్తున్నామని వారికి జరిగిన అన్యాయాన్ని తెలుసుకుంటామని మేము ఎటువంటి గొడవలు దిగమని తెలిపాడు. మీరు ఒక్కరు మాత్రమే వెళ్లాలని ఇంకా ఎవరు వెళ్లడానికి లేదని ఎస్ఐ తెలపగా నేను మాత్రమే వెళుతున్నానని ఇంకా ఎవరూ లేరు కావాలంటే కారులో చూసుకోవచ్చని తెలిపారు. దీంతో ఎస్ఐ భారీ కేడ్లను తొలగించి సురేష్‌ను జాల్లపాలెం గ్రామానికి పంపించారు. కొండపిలోని జాలపాలెం వెళ్లే రహదారులను పోలీసులు పూర్తిగా స్వాధీనంలో తీసుకొని ప్రతి వాహనాన్ని ఆపి తనిఖీ చేసి పంపించారు. దీంతో మండల నాయకులు చేలలో నుంచి ఇతర మార్గాలలో నుంచి పోలీసులు కంట కనబడకుండా గ్రామానికి చేరుకొని సురేష్‌తో కలిసి బాధితులను పరామర్శించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు డాకా పిచ్చిరెడ్డి, మండల కన్వీనర్ బచ్చల కోటేశ్వరరావు, సర్పంచ్ భువనగిరి సత్యనారాయణ ఎంపీటీసీ సుబ్బారావు, మండవ మాల కొండయ్య, వేముల రమేష్ యామవరపు వీర వసంత రావు,ఓబుల్ రెడ్డి రవీంద్రారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, సుబ్బయ్య, శ్రీనివాస్ రెడ్డి, నజీర్, లక్ష్మీనరసయ్య, కార్తీక్, తదితర నాయకులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



సురేష్ వాహనాన్ని అడ్డుకుంటున్న ఎస్సై

వేలం కేంద్రాల్లో భారీగా బేళ్ల తిరస్కరణ

కొండపి: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో 466 బేళ్ల తిరస్కరణ జరిగినట్లు వేలం నిర్వహణ అధికారి జి. సునీల్ కుమార్ గురువారం తెలిపారు. క్లస్టర్ పరిధిలోని అక్కచెరువుపాలెం, గోగినేని వారి పాలెం, పైడిపాడు, ముప్పవరం గ్రామాలకు చెందిన రైతులు 1123 బేళ్లు వేలానికి తీసుకొని వచ్చారు. అందులో 657 బేళ్లు కొనుగోలు అయ్యాయి. వ్యాపారుల వివిధ కారణాలతో 466 తిరస్కరించారు. పొగాకు గరిష్ట ధర కేజీ రూ.300, కనిష్ట ధర కేజీ రూ.135, సరాసరి ధర కేజీ రూ 220.07గా నమోదైంది. వేలంలో 22 కంపెనీలకు చెందిన వ్యాపార ప్రతినిధులు పాల్గొన్నారు.

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రం పరిధిలో గురువారం జరిగిన వేలంలో పొగాకు రూ.300 పలికింది. పంగులూరివారిపాలెం, చిరుకూరపాడు గ్రామాలకి చేందిన రైతులు 813 బేళ్లను వేలాని తీసుకురాగా వాటిలో 624 కొనుగోలు జరిగగా, 189 బేళ్లు తిరస్కరణ జరిగాయి. గరిష్ఠ ధర రూ. 300 కాగా, కనిష్ఠ ధర రూ.140 పలకగా, సరాసరి రూ.218.69 ధర పలికింది. ఈ వేలంలో మొత్తం 41 మంది వ్యాపారులు పాల్గొన్నారని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

పశుపోషకులకు అందుబాటులో ఉండాలి

- పశుసంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ రాఘవయ్య

మర్రిపూడి: పశుపోషకులకు వైద్యాధికారులు అందుబాటులో ఉండాలని పశుసంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రాఘవయ్య అన్నారు. గురువారం స్థానిక పశువైద్యశాలలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్లాంకెట్ సర్వే సక్రమం నిర్వహించాలని, పశు పోషకులకు పశుగ్రాస విత్తనాలు పూర్తి స్థాయిలోఅందే విధంగా చూడాలని వైద్యాధికారులను ఆయన ఆదేశించారు. వర్షం కాలం ఆసన్నమౌతున్న తరుణంలో గొర్రెలు, మేకలు, గేదెలకు వ్యాధులు సోకే అవకాశం ఉందని, పశుపోషకులకు అందుబాటులో ఉండి వైద్యసేవలందించి మందులు పంపిణీ చేయాలన్నారు. గ్రామాలల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం రికార్డులు పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో పొదిలి ప్రాంత అసిసెంట్ డైరెక్టర్ పీ వేణు, మర్రిపూడి, కాకర్ల వైద్యాధికారులు ఎం మణిశేఖర్, పేరయ్య పారా సిబ్బంది పాల్గొన్నారు.



సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న డిప్యూటీ డైరెక్టర్ రాఘవయ్య

అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు

పొన్నలూరు: గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రజలు, భక్తులు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని కనిగిరి డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ అన్నారు. పొన్నలూరులో ఏర్పాటు చేసిన వినాయక మండపం దగ్గర ఏర్పాట్లును గురువారం పరిశీలించి స్థానికులతో మాట్లాడారు. వినాయక నిమర్జనాలు, ఊరేగింపుల పేరుతో గ్రామాల్లో అల్లరులు, గొడవలు సృష్టిస్తే అలాంటివారిపై కేసులు తప్పవన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రశాంతంగా వినాయక నిమర్జన ఊరేగింపును నిర్వహించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీఐ సోమశేఖర్, ఎస్సై అనూక్ పాల్గొన్నారు.



పొన్నలూరులో మాట్లాడుతున్న డీఎస్పీ

నిందితుడికి రెండేళ్ల జైలు

టంగుటూరు: చెక్ బౌన్స్ కేసులో నిందితుడికి రెండేళ్ల జైలు శిక్షతోపాటు రూ.2 లక్షల జరిమానా విధిస్తూ ఒంగోలు ఎక్సైజ్ కోర్టు జడ్జి కోమలివల్లి తీర్పు వెల్లడించినట్లు ఎస్సై నాగమల్లేశ్వరరావు గురువారం తెలిపారు. మండలంలోని కందులూరు గ్రామానికి చెందిన కుంచాల నాగార్జున బాకీ చెల్లింపు నిమిత్తం ములకలపల్లి లక్ష్మీనారాయణకు చెక్కు ఇచ్చాడు. ఆ చెక్ బ్యాంక్‌లో బౌన్స్ కావడంతో ఒంగోలులోని ఎక్సైజ్ కోర్టులో కేసు వేశారు. విచారణ అనంతరం న్యాయమూర్తి జైలు శిక్ష, జరిమానా విధించడంతో రిమాండ్ నిమిత్తం జైలుకు తరలించామని ఎస్సై చెప్పారు.